# ఆదివాసి గుడెంలో.. క్రీడల రాణి!!

- రాష్టక్రికేట్ జట్టులో మెరిసిన మెరుపుతీగె,,,
- బాక్సింగ్ లోరికార్డుబద్దలు కొట్టి ముచ్చెమటలు పట్టించె..
- వ్యవసాయపనుల్లో సాట్లువేసె కూలీగా పనులు..
- ఇంటిపనుల్లో ఆరితేరినట్లుగా ఇల్లును చక్కదిద్దె...
- ఆదివాసీ గూడెంకు వన్నెతెచ్చె కీర్తి ,ప్రతిష్టలు,,,
- ప్రతిభతొఎదిగేందుకు పేదరికం



11

DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 07-03-2026

# సివిల్స్‌లో ప్రవీణ్ ప్రావీణ్యం



దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పరీక్షగా భావించే యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలో ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలానికి చెందిన యువకుడు ప్రవీణ్ 793వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటాడు. పారిశుద్ధ్య కార్మికురాలైన నానమ్మ పెంచిన మనవడు దేశ స్థాయి పరీక్షలో ర్యాంకు సాధించి విజయ కేతనం ఎగరేశాడు చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ప్రవీణ్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ తన లక్ష్యాన్ని వదలకుండా పట్టుదలతో చదువుతూ ముందుకు సాగాడు. నానమ్మ దగ్గరే పెరిగి కష్టాలను అధిగమిస్తూ చదువులో ప్రతిభ చూపాడు.

## యూపీఎస్సీలో 793వ ర్యాంకర్..

- పారిశుద్ధ్య కార్మికురాలి మనవడు ..
- దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పరీక్షలో విజయం
- చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పయాడు
- అయినా లక్ష్యాన్ని వీడలేదు
- పట్టు దలతో చదివాడు సివిల్స్ ర్యాంక్ సాధించాడు
- నానమ్మ వద్దే పెరిగి మొదట గ్రూప్- 1 లో ర్యాంక్

2




వెంకటాపురం,మార్చ్ 6,(డిడి9 వార్త)

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అత్యంత కీలకం

- ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

12

ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవనప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని ★స్టేషన్ ఘన్‌పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు.



# భద్రతే మంత్రం...




11

- ఎన్‌టీపీసీలో జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభం
- 55వ జాతీయ భద్రతా వారోత్సవాలు
- 500 మంది ఉద్యోగులు, కార్మికులతో సేఫ్టీ ర్యాలీ
- భద్రతే ప్రధాన లక్ష్యం అని జీఎం ముకుల్ రాయ్ పిలుపు



# సివిల్స్‌లో ప్రవీణ్ ప్రావీణ్యం

## యూపీఎస్సీలో 793వ ర్యాంకర్..

**దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పరీక్షగా భావించే యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలో ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలానికి చెందిన యువకుడు ప్రవీణ్ 793వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటాడు. పారిశుద్ధ్య కార్మికురాలైన నానమ్మ పెంచిన మనవడు దేశ స్థాయి పరీక్షలో ర్యాంకు సాధించి విజయ కేతనం ఎగరేశాడు . చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ప్రవీణ్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ తన లక్ష్యాన్ని వదలకుండా పట్టుదలతో చదువుతూ ముందుకు సాగాడు. నానమ్మ దగ్గరే పెరిగి కష్టాలను అధిగమిస్తూ చదువులో ప్రతిభ చూపాడు.**



- పారిశుద్ధ్య కార్మికురాలి మనవడు ..
- దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పరీక్షలో విజయం
- చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పయాడు
- అయినా లక్ష్యాన్ని వీడలేదు
- పట్టు దలతో చదివాడు సివిల్స్ ర్యాంక్ సాధించాడు
- నానమ్మ వద్దే పెరిగి మొదట గ్రూప్-1 లో ర్యాంక్
- ఆ తరువాత యూపీఎస్సీ లో ర్యాంకు సాధించాడు
- ఏజెన్సీలో మెరిసిన విద్యారత్నం..
- పట్టుదలతో శిఖరాగ్రాన్ని చేరిన ఏటూర్ నాగారం యువకుడు

**వెంకటాపురం,మార్చ్ 6,(డిడి9 వార్త)**

మొదట నిర్వహించిన గ్రూప్–1 పరీక్షలో ర్యాంకు సాధించి డిఎస్పీగా ఎంపికైన ప్రవీణ్, ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. ఇదే సమయంలో తాజాగా విడుదలైన యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో 793వ ర్యాంకు సాధించి మరోసారి తన ప్రతిభను నిరూపించాడు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఈ యువకుడు కష్టాల మధ్య నుంచి పైకి వచ్చి దేశ స్థాయి పరీక్షలో ర్యాంకు సాధించడం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. ఏజెన్సీలో మెరిసిన విద్యారత్నంగా నిలిచిన ప్రవీణ్, పట్టుదలతో శిఖరాగ్రాన్ని చేరిన యువకుడిగా ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రవీణ్ సాధించిన ఈ విజయంపై స్థానిక ప్రజలు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు. ములుగు జిల్లా, ముఖ్యంగా ఏటూరు నాగారం ప్రాంతానికి ప్రవీణ్ విజయం గర్వకారణంగా మారింది.









# నూకంబికా అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే అయన సతీమణి

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 7:**

అంతర్గాం మండలంలోని శ్రీ నూకంబికా అమ్మవారిఆలయాన్ని దర్శించుకున్నారు.శంకష్ట షాదుర్థశిపర్వ దినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో వారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ ఆలయంలో భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేసి, ప్రాంత ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి భక్తులతో ముచ్చటించారు. అలాగే త్వరలో నిర్వహించనున్న శ్రీ నూకంబికా అమ్మవారి జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు, సంబంధిత అధికారులకు సూచించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున శుభ్రత, తాగునీరు, భద్రత వంటి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం, రాబోయే స్థానిక ఎన్నికల కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ సతీమణి, రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్,ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు ,ప్రధాన కార్యదర్శి రాజేష్ ,మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెద్దపల్లి జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ గద్దల విమల రాజయ్య, టి టి ఎస్ అంతర్గం గ్రామ సర్పంచ్ ఆంగోతు రవి నాయక్, ఉపసర్పంచి ఉష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కోలా రామ్మూర్తి గౌడ్ ,పూదారి సత్తయ్య గౌడ్, గజ్జల నాగరాజ్, ఘంటసాల నాగరాజ్, ఇండిబెల్లి విజయ్, నక్క రాజ్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# హిందూ వాహిని లో చేరికలు

**డిడి9వార్త / రామగుండం మర్చి 7:**

ఈరోజు స్థానిక కోదండ రామాలయంలో జరిగిన హిందూ వాహిని సమావేశంలో హిందు వాహిని గోదావరిఖని శాఖను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా సంయోజక్ రాగం శ్రీధర్, సహ సంయోజక్ గోలివాడ శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు కాంతాల సంతోష్, యువ విభాగం నాయకులు చందనాల శివకుమార్, వెంకటేష్, వర్షిత్ వర్ధన్, జీవన్ శర్మ పాల్గొని గోదావరిఖని హిందూ వాహిని శాఖలోకి యువకులను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని శాఖ సంయోజక్ గా కే సునీల్ ను, సహ సంయోజక్ గా అల్కా ప్రశాంతు ను మరియొక సహా సంయోజక్ గా బొంగాని రిషిక్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొనడం జరిగింది మరియు దేశం కోసం సనాతన ధర్మం కోసం అహర్నిశలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హిందూ యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు ఇవ్వడం జరిగింది.

# ప్రజా పాలన – ప్రణాళిక సమావేశం నిర్వహణ

**మంగపేట,మార్చి06డీడీ 9 వార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా పాలన-ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. భద్రు అధ్యక్షత వహించగా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా ప్రతి శాఖ చేయవలసిన పనులపై శాఖల వారీగా ప్రణాళికలు రూపొందించుకోవాలని మండల పరిషత్



అభివృద్ధి అధికారి బి. భద్రు సూచించారు. ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్, తహసీల్దార్ తోట రవీందర్, గ్రామీణ జల సరఫరా శాఖ సహాయ ఇంజనీర్ యాకన్నా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యక్రమ నిర్వహణ అధికారి సుజాత, వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం మండల కార్యక్రమ అధికారి సత్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, పంచాయతీ కార్యదర్శులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహాయ కార్యక్రమ అధికారి అంకూస్, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ సహాయకులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజా పాలన ప్రణాళిక అమలు విధానం, గ్రామ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది.

# పరీక్ష రాసే విద్యార్థుల భద్రత కోసం ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

- **బస్సులు, ఆటోలను తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు**
- **డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఆటో డ్రైవర్‌పై చర్యలు**



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 06 (డిడి9 వార్త):**

పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రామగుండం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ రోజు ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ జి. హరిశేఖర్ సమక్షంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.

ఈ సందర్భంగా పరీక్షలకు వెళ్లే విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సులు, ఆటోలను ఆపి తనిఖీ చేశారు. ముఖ్యంగా వాహనాలను నడిపే డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒక ఆటో డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్టు పరీక్షలో తేలింది.

ఆ ఆటోలో పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులు ఉండటంతో, ఎస్ఐ హరిశేఖర్ స్వయంగా విద్యార్థులను సురక్షితంగా దించి మరో వాహనంలో పంపించారు.



అనంతరం ఆ ఆటో డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సూచనలు చేశారు. పరీక్షలకు వెళ్లే పిల్లలు ఎక్కే వాహనాలపై తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, డ్రైవర్ పరిస్థితిని గమనించి పంపించాలని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

## ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా

# 48వ డివిజన్‌లో కార్యక్రమాలు

- **రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు ప్రజలకు చేరువగా కార్యక్రమాలు**
- **48,49వ డివిజన్ టీచర్స్ కాలనీలో ప్రజా సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం**
- **ప్రజలతో కలసి అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 06 (డిడి9 వార్త):**

ఈరోజు 48వ డివిజన్ కెసిఆర్ కాలనీలో తాండ్ర లావణ్య ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాగూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలదేవి తిరుపతి, లావణ్య, కిషన్, రాజయ్య, రమేష్, రవి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు 48, 49వ డివిజన్ టీచర్స్ కాలనీలో మరో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో




48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలదేవి తిరుపతి, 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ రావు, వార్డ్ ఆఫీసర్ అజయ్, కార్పొరేషన్ సిబ్బంది మరియు వార్డ్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు

**మంగపేట మార్చి 6 డిడి 9 వార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, పంచాయతీరాజ్ మెంబర్ గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రాంబాబు, పెద్ది నరసింహారావు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవాలని, ప్రజలు కూడా శుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.



# "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" అంశంపై కార్యాచరణ సమావేశం నిర్వహించిన ప్రజా ప్రతినిధులు..

- **ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జి ఎంపిడిఓ సూచన..**

**మణుగూరు. మార్చి 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే అంశంపై 99 రోజుల కార్యచరణ ప్రణాళిక మీద గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎంపీడీవో పి.వెంకటేశ్వర్లు పాల్గొని ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పంచాయతీలో పరిపాలన రికార్డుల నిర్వహణ, తాగునీరు, మురికి కాలువలు, పారిశుద్ధ్య సమస్యలు.. తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమం మార్చి 6 నుంచి 12 వరకు నిర్వహిస్తారు. మొదటి దశలో పది రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొదటిరోజు మొక్కలు నాటారు. అనంతరం పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి పరిసర ప్రాంతాలని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, ఉకే కృష్ణవేణి, మాదాడి రాజేష్, ఎస్కే రహీం పాషా, బిరుదురాజుల శ్రీదేవి, వాంకుడోత్ నాగేంద్రబాబు, ఎదలపల్లి శారద, ఎస్ కే కరిష్మా,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఎన్నారై ఉదారత

- **ఏటూరునాగారం గ్రామ అభివృద్ధికి భారీ విరాళం**

**ఏటూరునాగారం మార్చి6 డిడి9 వార్త**

సుదూర దేశమైన అమెరికాలో (USA) స్థిరపడినా, పుట్టిన గడ్డను మరువకుండా ఏటూరునాగారం గ్రామ అభివృద్ధికి చేయూతనందిస్తూ ఉదారత చాటుకున్నారు సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు మేనకోడలు (అక్క కుమార్తె). శుక్రవారం ఆమె స్వయంగా ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి విచ్చేసి గ్రామ అభివృద్ధి పనుల కోసం 2000 అమెరికన్ డాలర్లు (భారతీయ కరెన్సీలో సుమారు ₹ 1,83,400) విరాళంగా అందజేశారు.



ఈ నిధులను ప్రధానంగా గ్రామంలోని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ప్రత్యేక మహిళా మరుగుదొడ్ల నిర్మాణం మరియు ఇతర పారిశుధ్య కార్యక్రమాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. అమెరికా నుండి స్వగ్రామానికి విచ్చేసిన ఆమె స్వయంగా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సమక్షంలో ఈ మొత్తాన్ని అందజేయడం విశేషం.

ఈ సందర్భంగా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు దంపతులు మాట్లాడుతూ, విదేశాల్లో ఉన్నా తమ మేనకోడలు గ్రామ సేవపై ఆసక్తి చూపి స్వయంగా వచ్చి సాయం అందించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. పుట్టిన గడ్డపై మమకారంతో ఆమె చేసిన ఈ సహాయం ఇతర ఎన్నారైలకు కూడా స్ఫూర్తినిస్తుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామి అయిన తమ అమెరికా ఎన్నారై మేనకోడలికి సర్పంచ్ దంపతులు, పంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, జాడి బోజారావు, వార్డు సభ్యులు ఉమ్మనేని రమేష్, కొండాయి చిన్ని, అంగాల వీరన్న, కాళ్ల రామకృష్ణ, రెడ్డి ప్రమీల, బిల్ కలెక్టర్ సుధాకర్, ఎస్.కె. బాబా తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరు గ్రామంలో ఉద్రిక్తత

- **గిరిజనులతో మాత్రమే గ్రామసభ నిర్వహణపై గిరిజనేతరుల నిరసన**

**మంగపేట, మార్చి06డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామపంచాయతీలో గిరిజనులు -గిరిజనేతరుల సమస్య గత 15 సంవత్సరాలుగా వివిధ కోర్టుల్లో కొనసాగుతూ ప్రస్తుతం సుప్రీం కోర్టులో తీర్పు రిజర్వులో ఉన్న నేపథ్యంలో గ్రామంలో నిర్వహించిన గ్రామసభ వివాదాస్పదంగా మారింది.

గ్రామపంచాయతీ అభివృద్ధి పేరిట పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గిరిజనులతో మాత్రమే గ్రామసభ నిర్వహించడం కోర్టు నిబంధనలకు విరుద్ధమని గిరిజనేతరులు ఆరోపించారు. గ్రామంలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నప్పటికీ, ఇతర వర్గాలను పక్కనపెట్టి కేవలం ఒక వర్గంతో సమావేశం నిర్వహించడం కోర్టు ధిక్కారానికి సమానమని వారు పేర్కొన్నారు. అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో ఎలాంటి డప్పు చాటింపులు లేకుండా ఈ సమావేశం నిర్వహించారని, ఇది అధికార దుర్వినియోగానికి నిదర్శనమని గిరిజనేతరులు విమర్శించారు. ఒక వర్గంతో మాత్రమే గ్రామాభివృద్ధి సమావేశం నిర్వహించడం గ్రామంలోని గిరిజనేతరుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా ఉందని తెలిపారు.



ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామంలోని గిరిజనేతరులు మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శి తీరుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రామాభివృద్ధి పేరుతో ఎలాంటి వర్గ సమావేశాలు నిర్వహించకుండా కోర్టులను గౌరవించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కోర్టు తీర్పు రిజర్వులో ఉన్న సమయంలో "పెసా సభలు" పేరుతో కోర్టు ధిక్కారానికి పాల్పడితే సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలలో సమస్య పరిష్కారం అయ్యేవరకు ఎటువంటి చట్టవిరుద్ధ కార్యక్రమాలు నిర్వహించకూడదని మల్లూరు గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు డిమాండ్ చేశారు.

# లాయర్ల రిలే నిరాహార దీక్షకు బీజేపీ సంఘీభావం

- **సీఐ ఇంద్రసేనారెడ్డి తీరుపై ఆగ్రహం**
- **విధుల నుంచి తప్పించాలని డిమాండ్**




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 06 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన లాయర్ల రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. సీఐ ఇంద్ర సేనారెడ్డి న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి దాడికి ప్రయత్నించారని ఆరోపిస్తూ న్యాయవాదులు ఈ దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ దీక్షకు మద్దతుగా బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి సంఘీభావం తెలిపారు. పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి న్యాయవాదులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...సీఐ ఇంద్ర సేనారెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొందరు రాజకీయ నాయకులు ఆయనకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల సమయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూల్చివేతల సమయంలో కూడా చాలా మంది ఆయన తీరుతో మానసిక ఒత్తిడికి గురయ్యారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. తక్షణమే సీఐ ఇంద్రసేనారెడ్డిని విధుల నుంచి తప్పించాలని ఆమె బహిరంగంగా డిమాండ్ చేశారు. న్యాయవాదుల పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మెరుగు నరేష్ గౌడ్, ఊరగొండ అపర్ణ, మామిడి వీరేశం, రాజ్ కుమార్ చారి, జక్కన బాలు, కళ్యాణ్, తడగొండ నరసన్న, అంకరి భరత్, సునీల్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన_ ప్రగతి ప్రణాళిక

- మన అశ్వరావుపేట నియోజకవర్గం మన ఎమ్మెల్యే జారె....*
- మూడో దపా ఐదు మండలాలలో ప్రజా సమస్యలు _వాటి పరిష్కరణ మార్గం...
- 99 రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం....





**అశ్వరావుపేట:మార్చి 06(డిడి 9 వార్త)**

అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం మూడవ దఫాగా ప్రారంభమవుతోంది. ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో నిర్వహించబడుతుంది.

ఈ కార్యక్రమాన్ని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. గ్రామస్థాయి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాలు, రైతుల సమస్యలు, పింఛన్లు, అభివృద్ధి పనులు వంటి వివిధ అంశాలపై ప్రజల నుండి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చేసే దిశగా సోషల్ మీడియా స్క్రిప్ట్

అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం మూడవ దఫాగా ప్రారంభమవుతోంది. ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో నిర్వహించబడుతుంది.

ఈ కార్యక్రమాన్ని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. గ్రామస్థాయి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ పథకాలు, రైతుల సమస్యలు, పింఛన్లు, అభివృద్ధి పనులు వంటి వివిధ అంశాలపై ప్రజల నుండి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోనున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు అందరూ చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. ప్రజలు కూడా తమ గ్రామ సమస్యలను తెలియజేసి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజలతో ప్రభుత్వం - అభివృద్ధి వైపు అశ్వారావుపేట నియోజకవర్గం.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసి చూపిద్దాం.



# విగ్రహాప్రతిష్టకార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రేగా..

- ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష.

**మణుగూరు. మార్చి 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సుందరయ్య నగర్ లో గల శ్రీ కృష్ణ మందిరం నందు అత్యంత భక్తి శ్రద్ధలతో,ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించుచున్న పూజా కార్యక్రమాలలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఇంత పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేగా తోపాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నుకారపు రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు,తాళ్ళపల్లి యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# షాద్‌నగర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- 99 రోజుల కార్యాచరణ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(మార్చ్6):**

షాద్‌నగర్ మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమం షాద్ నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విల్లుపల్లి శంకర్ ప్రారంభించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.డి.ఎం.ఏ డైరెక్టర్ మమత కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ పాల్గొన్నారు. షాద్ నగర్ పురపాలక సంఘం సమావేశాన్ని నిర్వహించగా పలువురు కౌన్సిలర్లు, అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి చర్యలపై చర్చించడంతో పాటు, వచ్చే 99 రోజుల్లో అమలు చేయనున్న పనులపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు...



# మంగపేట మండలంలో '99 డేస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమానికి శ్రీకారం

**మంగపేట,మార్చి06డీడీ9 వార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 డేస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించనున్న కార్యక్రమాలను మంగపేట మండలంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఆధ్వర్యంలో ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు ముఖ్య అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో పరిశుభ్రత మరియు ప్రాంగణ నిర్వహణ, పాఠశాలకు అవసరమైన మరమ్మతులు, ఫైల్స్ మరియు రికార్డుల సక్రమ నిర్వహణ, డిజిటల్ పాలన ద్వారా కార్యాలయ నిర్వహణ, ఆస్తుల సంరక్షణ, పరీక్షలకు ఆటంకం కలగకుండా చర్యలు, పర్యవేక్షణ మరియు మూల్యాంకనం వంటి అంశాలను ప్రతి రోజూ అమలు చేయాలని ఎంఈఓ సూచించారు.

అదేవిధంగా ఈ కార్యక్రమాలు అన్ని పాఠశాలల్లో క్రమంగా అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారిని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తొండపు శ్రీలక్ష్మి, కొంపల్లి బిక్షంతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జక్కుల నాగమణి గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన కాసాని దంపతులు, వగ్గెల పూజ...

**అశ్వరావుపేట:మార్చి 06(డి డి 9 వార్త)**

అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జక్కుల రాంబాబు గారి మాతృమూర్తి జక్కుల నాగమణి (అంగన్వాడి టీచర్ )పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ శ్రీరామ్ మూర్తి, వగ్గెల. పూజ ,డాక్టర్ ప్రసాద్ ,జుజ్జురపు శ్రీరామ్ మూర్తి , కాసాని. చంద్రమోహన్, పద్మ దంపతులు, వేదాంతపురం మాజీ సర్పంచ్ శివప్రసాద్, మహిళా నాయకురాలు ఎల్లేటి పార్వతి, అశ్వరావుపేట నియోజవర్గ అధ్యక్షుడు మోహన్ ,యువజన నాయకులు అఖిల్ గంగాధర్, శ్రీను, హరి, బాలి కిరణ్, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ హాస్పిటల్ లో పేదలకు వైద్యసౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం

- గడ్డం భద్రయ్య ఎంఆర్పిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా కేంద్రం లో ఉన్నటువంటి. ఏరియా ఆసుపత్రిని చందూలాల్ ఎంతో కష్టపడి ఈ ప్రాంతం లోని పేద ప్రజలకు సరియైన వైద్యం అందించాలని అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ తో పోరాడి ఏరియా ఆసుపత్రి ని ఏర్పాటు చేయించి అప్పుడు చక్కని వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయించారు. అటువంటి ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పుడు పేదలకు సరియైన వైద్యం అందించడం లోఅధికారుల నిర్లక్ష్యం కారణం గా రోగులు నిరాదరణకు గురై వసతులు లేక అనేక అవస్థలు పడుచున్న పట్టించుకున్న నాదుడు లేక అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం రోగులకు ప్రాణ సంకటం గా మారిందని రోగులు ఎవరికి చెప్పుకోవాలో తొచక అగమ్య గోచరంగా గట్టుకు మొరిగిన కుక్కలా తమ పరిస్థితులు ఉన్నాయని ఎమ్మార్పీఎస్ నాయకులు భద్రయ్య గారితో చెప్పుకొని విలపిస్తుండ డం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రోగుల బాధలు వేతలను ఆవేదన ను పట్టించు కొని సరియైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి జిల్లా అధికారులకు భద్రయ్య విజ్ఞప్తి చేశారు.

## నేతకాని (పద్మపులిందులు) సంస్కృతి చరిత్ర డాక్యుమెంటేషన్ కమిటీ కో కన్వీనర్ గా జనగాం ప్రసాద్ నేతకాని

**వాజేడు మార్చి, 7(డీడీ9 వార్త):**
నేతకాని (పద్మపులిందులు) జాతి ఘనమైన చరిత్రను, సంస్కృతిని భావితరాలకు అందించే లక్ష్యంతో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి ఈశ్వర్ నేతకాని లక్ష్యానికి అనుబంధంగా ' నేతకాని (పద్మపులిందులు) సంస్కృతి చరిత్ర డాక్యుమెంటేషన్ కమిటీ విభాగం' ని ఏర్పాటు చేయడం జరిగింది." ఇట్టి కమిటీ తెలంగాణ స్టేట్ కో కన్వీనర్ గా ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన రచయిత జనగాం ప్రసాద్ నేతకాని ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు , ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జనగాం ప్రసాద్ నేతకాని మాట్లాడుతూ నేతకాని (పద్మపులిందులు, కొండ జాతి వీరులు, అడవి బిడ్డల) చరిత్రను వెలికితీసి డాక్యుమెంటరీ తయారుచేసి నా కులస్తులకు, ప్రభుత్వానికి సమర్పించే మహోన్నతమైన అవకాశం కల్పించిన జాడి ఈశ్వర్ నేతకాని గారికి, నేతకాని సంఘం టీమ్ సభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాము. నాకు ఇచ్చినటువంటి బాధ్యతను కులం పై బాధ్యతతో పూర్తి చేస్తానని జాడి ఈశ్వర్ నేతకాని గారి అడుగుజాడల్లో నడుస్తూ, కుల పెద్దల సహకారంతో డాక్యుమెంటేషన్ పూర్తి చేస్తానని, కుల సంఘా



లకతీతంగా అందరిని కలుపుకుని ముందుకు నడుస్తానని హామీ ఇస్తున్నానని కులస్తులకు, సంఘం నాయకులకు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే మార్చి చివర వారంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో నేతకాని సంఘం జగిత్యాల జిల్లా నాయకులు దుర్గం అశోక్ నేతకాని ఆధ్వర్యంలో నేతకాని చైతన్య మహాసభ జరుగుతుందని, ఇట్టి మహాసభకు జాడి ఈశ్వర్ నేతకాని అభిమానులు, మరియు నేతకాని అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఇట్టి మహా సభలో నేతకాని సంసృతి చరిత్ర డాక్యుమెంటేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ను తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏజెన్సీ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని ప్రకటిస్తారని అలాగే నేతలకు ఉద్యోగస్తుల సంఘం కమిటీని, పలు అనుబంధ కమిటీల ను ప్రకటిస్తారని తెలియజేశారు.

## శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం

- మార్చి '8' అంతర్జాతీయ శ్రామిక మహిళల పోరాట దినం సందర్భంగా పిలుపు.



**డిడి9వార్త / రామగుండం మర్చి 7:**
మహిళలు తమ మనుగడ,ఆత్మగౌరవం, సమాన వేతనం, సమాన ప్రాతినిధ్యం కొరకు సుదీర్ఘ పోరాటం జరిపి కొన్నింటిని అయినా సాధించుకొన్నారు. మానవ హక్కులే మహిళల హక్కులు అనే నినాదంతో నిరంతరం పోరాడుతూ మార్చ్ 8 ని అంతర్జాతీయ శ్రామిక మహిళా హక్కుల దినంగా జరుపుకుంటున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఈ సంవత్సరం మార్చి '8' సందర్భంగా 'శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం అనే పిలుపులో భాగంగా గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యూ) గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరుగారుస్తూ ఉపాధిని ఒక హక్కుగా కాకుండా ఒక సంక్షేమ పథకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని మార్చి జివి జి రాంజీ పేరుతో,రాష్ట్రాలు 40 శాతం వాటా నిధులు కేటాయిస్తేనే పథకాన్ని అమలు జరిగేటట్టు మార్చడం, నిరుపేద గ్రామీణ శ్రామిక మహిళల పొట్ట కొట్టడమే. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గృహ కార్మికుల వేతనాల గురించి వ్యాఖ్యానిస్తూ నిరుద్యోగం అధికంగా ఉన్న మన దేశంలో జీతాలు పెంచాల్సిన అవసరం లేదని అనడం అసంఘటిత రంగ కార్మికుల రాజ్యాంగబద్ధ హక్కును అపహాస్యం చేయడమే అవుతుంది.మహిళలను మాటల్లో అందలమెక్కిస్తూ ప్రకటనలు గుప్పిస్తూనే, సేవారంగంలోని ఉద్యోగాలన్నీ కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ పరోక్ష దోపిడీకి తెరతీస్తున్నారు. కార్మిక చట్టాలను కుదించి పని గంటలను పెంచి, రాత్రి వేళల్లో పని చేయాలని ఆంక్షలు పెడుతూ వారి హక్కులను కాలరాస్తున్నారు. అన్ని రంగాలలో మహిళాభివృద్ధిని ప్రోత్సహిస్తూ రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు మద్యం, మాదకద్రవ్యాలు, అశ్లీల ప్రసారాలను అడ్డుకోకుండా వ్యాపింప చేస్తూ వారి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా వేల సంఖ్యలో మహిళలు పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారు. ప్రజలను మత మౌఢ్యంలో,భక్తి పారవశ్యాలలో, ఉన్మాదంలో ముంచి వాస్తవ పరిస్థితుల నుండి, శాస్త్ర,విజ్ఞాన ఆలోచనల నుండి దూరం చేస్తున్నారు. ప్రగతిశీల మహిళా సంఘం వీటన్నిటిని ప్రతిఘటిస్తూ తమ హక్కుల కొరకు ఉద్యమించాలని మార్చి 8న జరిగే అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని శ్రామిక మహిళలకు పిలుపునిస్తున్నది.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో... పి ఓ డబ్ల్యు గోదావరిఖని పట్టణ నాయకురాలు ఆర్ నాగమ్మ, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఎం లక్ష్మి, పెంద్యాల లక్ష్మి, దుర్గమ్మ,డీ లక్ష్మి, కృష్ణవేణి, మధుర, లక్ష్మి. పాల్గొన్నారు.

## జీడీకే–11ఇంక్లైన్ గని అధికారిణి అల్లం నవ్యశ్రీకి నారి శ్రమ శక్తి అవార్డు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సత్కారం



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 06 (డిడి9 వార్త):**
జీడీకే-11ఇంక్లైన్ గనిలో విధులు నిర్వహిస్తూ విశేష కృషి చేసిన అధికారిణి అల్లం నవ్యశ్రీకి ప్రతిష్ఠాత్మకమైన నారి శ్రమ శక్తి అవార్డు ప్రదానం చేయనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలకత్తాలో నిర్వహించే కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు.

ఈ సందర్భంగా ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ నవ్యశ్రీకి అభినందనలు తెలిపారు. గ్రాడ్యుయేట్ మైనింగ్ ఇంజనీర్ (E3)గా విధులు నిర్వహిస్తున్న నవ్యశ్రీ అంచెలంచెలుగా ఎదిగి మైన్స్ మేనేజర్ సర్టిఫికేట్ సాధించారు. రెస్క్యూ శిక్షణ కూడా పొంది అవసరమైన సందర్భాల్లో ఉత్పత్తి షిఫ్ట్ లలో కంటిన్యూయస్ మైనర్ విభాగంలో మొదటి షిఫ్ట్ ఇన్చార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

గనిలో స్ట్రాటా కంట్రోల్ ఆఫీసర్‌కు విశ్వసనీయంగా సహకరించడంతో పాటు ప్యానెల్ సాధారణ షిఫ్ట్ పనుల్లో ప్యానెల్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తూ సుమారు 200 మంది సిబ్బందిని సమన్వయం చేస్తూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతి షిఫ్ట్ లో సుమారు 300 టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తూ దాదాపు 40 మంది కార్మికులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు.

భూగర్భ గనుల్లో పురుషులతో సమానంగా పనిచేస్తూ యంత్రాల నిర్వహణ, భద్రత, స్ట్రాటా పర్యవేక్షణ, ఉత్పత్తి, గ్యాస్ డిటెక్షన్ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అలాగే వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో చురుకుగా పాల్గొనడమే కాకుండా సి పి ఆర్ మరియు ప్రథమ చికిత్సలో శిక్షణ పొందిన మహిళా ఉద్యోగిగా కూడా గుర్తింపు పొందారు.

మహిళా ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పోష్ చట్టంపై అవగాహన కల్పించే అంతర్గత ఫిర్యాదు కమిటీ సభ్యురాలిగా కూడా పనిచేస్తున్నారు. 2019 నుండి 2024 వరకు భూగర్భ బొగ్గు గనుల్లో వివిధ స్థాయిల్లో సేవలు అందించడంతో పాటు గెయిన్‌వెల్ కోమోసేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో పని చేసిన అనుభవం కూడా కలిగి ఉన్నారు. ఈ అన్ని సేవలను పరిగణలోకి తీసుకుని నవ్యశ్రీని నారి శ్రమ శక్తి అవార్డుకు ఎంపిక చేయడం గర్వకారణమని జీఎం లలిత్ కుమార్ అభినందనలు తెలిపారు.

## ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా 6వ డివిజన్‌లో ప్రతిజ్ఞ కార్యక్రమం

- కార్పొరేటర్ తోకల శ్యామనిరమేష్ ఆధ్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభం




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 06 (డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 24 వరకు ప్రతి డివిజన్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యాచరణలో భాగంగా సానిటేషన్ స్పెషల్ డ్రైవ్, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ తదితర కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా జనగామ 6వ డివిజన్‌లో శుక్రవారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామనిరమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది మరియు ప్రజలు కలిసి శుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ సంతోష్, డివిజన్ బిల్ కలెక్టర్ రవి, ఆర్పీలు, స్థానిక ప్రజలు కలవేణి రవీందర్, జనగామ మహేందర్, ఆర్కే నేత, రవీందర్, తిరుపతి మరియు మహిళలు పాల్గొన్నారు.

# మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీకి కార్యాచరణ

- మార్చి 6 నుండి జూన్ 12 వరకు పలు అంశాలపై ప్రజా పాలన.
- గ్రామ స్థాయి నుండి రాష్ట్రం వరకు అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.
- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.



**డిడి9వార్త / పెద్దపల్లి మార్చి 7:**

పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ. మన ఆరోగ్యం బాగుంటేనే మన గ్రామ ఆరోగ్యం బాగుంటుందని దేశ వ్యాప్తంగా కల్తీ ఆహారం వాడకం వల్ల క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతుందన్నారు. నూనె వాడకం తగ్గించాలని లేకపోతే గుండె సంబంధిత వ్యాధులకు అవకాశం కూడా ఉంటుందని అన్నారు. మన సమస్య తీవ్రం అయ్యే వరకు వేచి చూడవద్దని, మొదటి దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స వల్ల త్వరగా మనం ఆరోగ్యవంతులం కావచ్చని అన్నారు. వైద్య క్యాంపులో బీపి, షుగర్ గుర్తింపు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని , షుగర్ తో సర్వ రోగాలు వస్తాయని, దీనిని మంచి ఆహారపు అలవాట్లతో నియంత్రణలో పెట్టాలని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మెరుగైన వైద్య సేవలతో ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలందరూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునాతన సేవలతో, క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలలో విజయం సాధిస్తూ పేద ప్రజలకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సేవలందిస్తుందని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన నవజాతి శిశువులకు కూడా ప్రత్యేకంగా సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారుస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా వైద్య సేవలను అందిస్తున్నామని వాటిని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్,ఎంపీడీఓ,జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ అధికారులు, పలు గ్రామాల సర్పంచులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సేజ్ హైస్కూల్లో అగ్నిమాపక

# అవగాహన కార్యక్రమం

**జనగామ మార్చి 6 (డిడి 9వార్త )**
**buero**

శుక్రవారం రోజున స్థానిక యశ్వంతపూర్ సేజ్ హై స్కూల్ లో ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజులపాటు జరుగుతున్న ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అగ్నిమాపక అధికారి బి రేమండ్ బాబు ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ నిర్వహించిన పాఠశాల సంబంధిత అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం మరియు పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ వాదిరెడ్డి రోహన్ రెడ్డి పాల్గొన్నారు దీనిలో భాగంగా అగ్ని ప్రమాదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రత చర్యలు ముఖ్యంగా ఇంట్లో గ్యాస్ ప్రమాదాలు జరిగితే ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి గ్యాస్ లీక్ అయినప్పుడు ఎలా ఆర్పాలి ఎవరైనా మంటల్లో చిక్కుకున్నప్పుడు వారిని ఎలా రక్షించాలి ఎలా స్పందించాలి మరియు వాటర్ పంపింగ్ విధానం అలాగే ఏ, బి, సి, డి, రకాల అగ్ని ప్రమాదాల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అగ్ని ప్రమాదాల నుండి రక్షణ పొందడానికి అవసరమైన భద్రత సూచనలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్టేషన్ ఫైర్ ఆఫీసర్, జగదీశ్వర్, ఫైర్ ఫైటర్ లు, ఎల్ ఐలయ్య జి సంతోష్, రాజశేఖర్ రెడ్డి, డ్రైవర్ మరియు ఆపరేటర్ , బి గణేష్ లకు పాఠశాల ప్రిన్సిపాల్ వాదిరెడ్డి రోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

# బడి బాట పట్టిన సర్పంచ్ ...

- స్కూల్స్, అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేలా పనిచేస్తా..
- నూతన అంగన్వాడి భవనాలు వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ..
- గ్రామ పంచాయతీలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా సర్పంచ్ మానస..



**ఫిబ్రవరి 06 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం ఉప్పేడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని స్కూల్స్ , అంగన్వాడీలను సర్పంచ్ జెజ్జరి మానస శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్కూల్స్ , అంగన్వాడి లోనీ విద్యార్థుల సమస్యలను వారికి ప్రభుత్వం నుంచి వచ్చేపాలు, గుడ్లు మధ్యాహ్న భోజనం సకాలంలో అందుతున్నాయా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైనటువంటి ఆహారాన్ని పిల్లలకు అందించాలని అంగన్వాడి , స్కూల్ టీచర్స్ కి తెలియజేశారు . అలాగే నాణ్యమైన విద్యను అందించాలని ఆమె ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని విద్యార్థులను కోరారు. ఈనాటి పిల్లలు రేపటి ఈ దేశ పౌరులని ఈ దేశ భవిష్యత్తు మీ విద్యార్థుల మీద ఆధారపడి ఉందని పిల్లలకు వివరించారు. స్కూల్ కు అవసరమైనటువంటి ఏ కార్యక్రమం అయినా నేను దగ్గరుండి చేపిస్తానని పిల్లలకు మెరుగైన విద్య అందించాలని ప్రవేట్ స్కూల్ ని మించి మన పంచాయతీ స్కూల్స్ లో విద్య అందించాలని టీచర్లకి విజ్ఞప్తి చేశారు. ప్రవేట్ స్కూల్స్ వైపు విద్యార్థుల తల్లిదండ్రులు చూడకుండా మన బడుల్లో పిల్లలను చేర్చే విధంగా మీ బోధనలు ఉండాలి అని స్కూల్ టీచర్స్ ని సర్పంచ్ మానస కోరారు. గర్భిణీ స్త్రీలను , అంగన్వాడికి వెళ్లే చిన్నపిల్లలను కలిసి పాలు ,గుడ్లు ,బాలమృత వంటి పోషక ఆహారాలు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ పరిధిలోని కొన్ని గ్రామాల్లో అంగన్వాడి భవనాలు లేక కొంత పిల్లలకు ఇబ్బంది జరుగుతుందని అంగన్వాడీ టీచర్స్ తెలియజేశారు. వాటి గురించి సంబంధిత అధికారులను కలుస్తామని అంగన్వాడీలకు కూడా నూతన భవనాలు వచ్చే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి తొందర్లోనే అంగన్వాడీ భవనాలను ఏర్పాటు చేస్తామని సర్పంచ్ మానస హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ ,సెక్రటరీ రాజు, నాయకులు రామకృష్ణ , నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆర్జీ–1 ఏరియాలో ఘనంగా వార్షిక క్రీడా, సాంస్కృతిక వేడుకలు

- సీఈఆర్ క్లబ్‌లో వర్క్ పీపుల్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ • పాల్గొన్న ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 06 (డిడి9 వార్త):**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో శుక్రవారం గోదావరిఖని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో వర్క్ పీపుల్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక క్రీడా మరియు సాంస్కృతిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల్లో క్రీడా స్ఫూర్తి, ఐక్యత మరియు ఆరోగ్య చైతన్యం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ విధుల్లో నిబద్ధతతో పనిచేయడంతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పెద్దబీరవల్లిలో భక్తిశ్రద్ధలతో సిలువ మార్గం

- ప్రార్థనల్లో పాల్గొన్న ఆర్సిఎం సంఘస్తులు,యవ్వనస్తులు,



**బోనకల్,మార్చి06,(డీడీ9 వార్త):**

రాబోయే గుడ్ ఫ్రైడే రోజున క్రీస్తుకు వేసే సిలువతో ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో రెబ్బవరం విచారణ ఫాదర్,ఆర్.సి.యం సంఘస్తులు ఆధ్వర్యంలో లోక రక్షకుడైన క్రీస్తు..సర్వ మానవ పాప విముక్తి కోసం మరణ శిక్ష పొందిన రోజును శుభ శుక్రవారంగా పేర్కొంటూ క్రైస్తవ విశ్వాసులందరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కరుణామయుడు సిలువ మోసిన రోజును స్మరించారు,శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలతో గ్రామంలోని వాడవాడల తిరుగుతూ ప్రార్థనలు నిర్వహించారు, మానవులు చేసిన పాపాలను తను మోస్తూ సిలువపై ప్రాణాలను అర్పించి త్యాగాన్ని చాటిన ఏసును స్తోత్రాలతో కీర్తించారు. సిలువ ధ్యానాన్ని పాటించారు.భక్తితో 40 రోజులపాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న విశ్వాసులు సంప్రదాయంగా సిలువను మోస్తూ అనంతరం చర్చిలకు తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఆర్‌సీఎం చర్చి నుంచి వీధుల్లో క్రైస్తవులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీస్తు సిలువ మార్గ దృశ్యాలను కళ్లకు కట్టినట్లు ప్రద



# ప్రభుత్వ హామీలు అమలు కాలేదని డా. రాజయ్య ఆరోపణలు

**జనగామ ఫిబ్రవరి 6 (డిడి 9వార్త )**

రఘునాతపల్లి మండలం లోని,మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్ నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి డా. తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన విమర్శలు గుప్పించారు.

డా. రాజయ్య మాట్లాడుతూ తాను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కడియం శ్రీహరి ఇతర నాయకులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయంపై వచ్చిన ఫోటోలు, వీడియోలను ఏఐ సృష్టి అని చెప్పడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదని, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, ఆసరా పెన్షన్ పెంపు, వరి ధాన్యంపై బోనస్ వంటి హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రఘునాథ్‌పల్లి మండలానికి గత రెండున్నర సంవత్సరాల్లో ఎన్ని నిధులు కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో స్థానిక నాయకులు, మాజీ జడ్పీటీసీ బొల్లం అజెయ్, హరీష్ సాంబరాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో మహిళా భవనాల నిర్మాణానికి శ్రీకారం

**జనగామ మార్చి 6(డిడి 9వార్త) బ్యూరో**

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు రఘునాథ్‌పల్లి మండలంలోని సోమయ్యకుంట తండా, వేపలగడ్డ తండా గ్రామాలలో మహిళా భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సమావేశాలు మరియు సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు మహిళా భవనాలు ఉపయోగపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, నాయకులు లోని శ్రావణ్ కుమార్, సర్పంచులు ఈర్య నాయక్, మోతిలాల్ కొర్ర స్వరూపతో పాటు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ 12 శాతం వడ్డీని ఎత్తివేయాలి

- **కేసులు పెడుతారనే భయంతో ఆత్మహత్య**
- **స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**
- **రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**



**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన 25% పెనాల్టీతోపాటు 12 శాతం వడ్డీని ప్రభుత్వం ఎత్తివేయాలని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. డిఫాల్ట్ లిస్టులో ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు కేసులు పెడతారని భయంతో కరీంనగర్ జిల్లా కేశవపట్నం బాలాజీ ఇండస్ట్రీస్ యజమాని తనుకు సురేష్ భార్య తనుకు స్వప్న శుక్రవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బాదం ప్రవీణ్ వెంటనే కరీంనగర్ చేరుకొని స్వప్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్వప్న ఆత్మహత్యకు గల గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ... డిఫాల్ట్ లిస్టు లో తమ రైస్ మిల్లు ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు, ప్రభుత్వం తమపై కేసులు పెడతారని భయంతో స్వప్న ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం బాధాకరమని అన్నారు. స్వప్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన సందర్భంగా భగవంతుని వేడుకున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చినట్టుగానే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న రైస్ మిల్లర్ వ్యవస్థపై ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25% పెనాల్టీతోపాటు 12 శాతం వడ్డీని ఎత్తివేయాలని ఆయన కోరారు. ఉరిశిక్ష పడిన ఖైదీకి సైతం క్షమా భిక్షపెడుతున్న ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామని, ఎన్నో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన నక్సలైట్లకు పునరావాసం పేరుతో కోట్లాది రూపాయలు ఇస్తున్నటువంటి ప్రభుత్వం రైతులకు ప్రభుత్వానికి వారిదిగా ఉండే మిల్లర్లపై ఇంత కఠిన వైఖరిని ప్రదర్శిస్తుంది ఇప్పటికైనా డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గోనెల రవీందర్ కార్యదర్శి సత్యనారాయణ ములుగు జిల్లా రైస్ మిల్లర్లు రామిని శ్రవణ్ కుమార్ శ్రీరాములు పాల్గొన్నారు.

# ఆత్మ పథకం కింద రైతులకు శిక్షణా కార్యక్రమం

**మధిర,మార్చి06,(డీడీ9 వార్త):**



మధిర మండలంలోని మధిర రైతు వేదికలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ ఫార్మర్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మ కమిటీ సభ్యులందరూ వ్యవసాయంలో నూతన టెక్నాలజీని రైతుల వద్దకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని కోరారు.

తరువాత రైతు శిక్షణ కార్యక్రమంలో ఏడిఏ విజయచంద్ర మాట్లాడుతూ వివిధ పంటలో ఎరువులు ఎప్పుడు వేసుకోవాలి ఎంత మోతాదులో వేసుకోవాలి, నానో యూరియా మరియు నానో డిఏపి వల్ల ఉపయోగాలు అని వివరించారు.మధిర ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త అయిన రుక్మిణి దేవి మాట్లాడుతూ వరిలో ప్రస్తుతం ఉన్న వంగడాలు, అపరాల్లో ఉన్న వంగడాలు గురించి వివరించారు. ఎంటమాలజీ శాస్త్రవేత్త ఆయన నాగ స్వాతి మాట్లాడుతూ పంటల్లో వచ్చే చీడపీడలు వాటిని ఎలా తట్టుకోవాలి సాయిల్ హెల్త్ కార్డు యొక్క ఉపయోగం వాటి గురించి వివరించారు. మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండదండలుగా ఉంటుందని ప్రస్తుతం ఉన్న పథకాలు రాయితీల గురించి ప్రతి ఒక్క రైతు తెలుసుకొని శాస్త్రవేత్తలు చెప్పే మెలకువలు పాటించి అధిక దిగుబడి తెచ్చుకోవాలని చెప్పారు. అలాగే ఈ కార్యక్రమంలో డ్రోన్లు ఎలా ఉపయోగించాలని డెమో వేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషోర్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు,మూడు మండలాల ఏవోలు మధిర మండలం ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రత, డ్రగ్స్ నివారణపై రామగుండం పోలీసుల అవగాహన కార్యక్రమం

- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలతో అవగాహన కార్యక్రమాలు**
- **విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు భద్రతపై కీలక సూచనలు**
- **పిల్లల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత – పోలీస్ అధికారులు**




**పెద్దపల్లి బ్యూరో, మార్చి 06 (డిడి9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో పిల్లల భద్రత మరియు మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సమాజంలో చైతన్యం కల్పించేందుకు చైల్డ్ సేఫ్టీ, ప్రొటెక్షన్ మరియు యాంటీ డ్రగ్స్ అంశాలపై ఈ కార్యక్రమాలు చేపట్టారు. సమాజంలో చిన్నారులపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, వేధింపులు మరియు యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం నేపథ్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పిల్లల భద్రత మరియు మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రమాద పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, అపరిచిత వ్యక్తుల నుంచి ఎలా జాగ్రత్త పడాలి, ఆన్‌లైన్ మోసాలు మరియు సైబర్ ప్రమాదాల నుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అలాగే యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, కుటుంబ మరియు సామాజిక సమస్యల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు సమాజానికి కూడా నష్టం కలిగిస్తుందని చెప్పారు. యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. చిన్నారులపై అనుమానాస్పద సంఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# శ్రీ నాగులమ్మ జాతరలో భక్తి పారవశ్యం---

**మంగపేట. మార్చి 06డీడీ 9 వార్త**

శ్రీ నాగులమ్మ జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. గురువారం రాత్రి 11:45 గంటలకు శ్రీ నాగులమ్మ తల్లికి పగిడిద్దరాజుతో ఘనంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ కళ్యాణోత్సవాన్ని దర్శించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించిన ఈ మహోత్సవం భక్తుల హృదయాలను ఆనందంతో నింపింది.

కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ప్రధాన పూజారి శ్రీ రామ కృష్ణ స్వామీజీ భక్తుల సమక్షంలో అగ్నిగుండంలో నడిచి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. సంప్రదాయం ప్రకారం నిర్వహించే ఈ అగ్నిగుండం కార్యక్రమం జాతరలో అత్యంత విశేషంగా నిలిచింది. మండుతున్న అగ్నికుండంలో ధైర్యంగా నడిచిన పూజారిని చూసి భక్తులు హర్షధ్వానాలు చేశారు.

జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ, కొబ్బరికాయలు కొట్టి, పాలు, పూలతో ప్రత్యేక పూజలు చేశారు. జాతర వేడుకల సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

అలాగే జాతరకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృప కోసం ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జరిగే ఈ జాతరలో కళ్యాణ మహోత్సవం మరియు అగ్నిగుండం కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. అమ్మవారి దయతో జాతర కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా విజయవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు.

భక్తులు భారీ సంఖ్యలో హాజరై జాతర వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో ఆలయం పరిసరాలు ఆధ్యాత్మిక కాంతితో కళకళలాడాయి. శ్రీ నాగులమ్మ జాతర వేడుకలు భక్తి, సంప్రదాయం, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.

# జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన కేఎల్ఎన్ స్వామి

**జనగామ మార్చ6(డిడి9) వార్త**

జనగామ ఈరోజు పట్టణంలోని ధర్మకంచ లోని జెడ్పి హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అందించడం జరుగుతుంది

*ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేఎల్ఎన్ స్వామి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులునేను కూడా ప్రభుత్వ పాఠశాలలనే చదువుకొని పేదరికం నుంచే ఇక్కడ దాకా వచ్చాను కష్టపడి నేను కూడా ఈ స్థాయికి రావడం జరిగింది ఒక అడ్వకేట్ గా మరియు సమాజ సేవకునిగా సంతత హరిత అనే ప్రోగ్రాం తో చెట్లు నాటించడం జనగమపట్టణ లో ఎన్నో కార్యక్రమాలు చేశాను అని కాబట్టి విద్యా విషయంలో నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందుతుందని అదేవిధంగా మీరు ఉపాధ్యాయులు చెప్పినట్టుగా మీరు పాఠాలు శ్రద్ధగా వింటే ఈ సమాజానికి మన జిల్లాకి దేశానికి మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా మీరు ఫస్ట్ సెకండ్ ర్యాంక్ తెచ్చుకున్న వాళ్లకి స్కాలర్షిప్ కావచ్చు అదేవిధంగా చిరు సత్కారంతోపాటు బహుమతులు కూడా అందిస్తానని మీ పాఠశాలకు మీకు భవిష్యత్తులో తగు సాయ సహకారాలు అందిస్తానని అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు తన వంతుగా ఎప్పటికీ చేదోడువాదోడుగా ఉంటాను అని ప్రతి రోజు అన్నం వండడానికి ఇబ్బంది అవుతుంది అని అమ్మ ఫౌండేషన్ వారు అడగడంతో జనగామ అమ్మ క్యాంటీన్ కి త్వరలో ఒక రేకుల షెడ్డు కూడా ఏపించి అదే విధంగా సహాయ సహకారాలు అమ్మ ఫౌండేషన్ ఎల్లవేళలా ఉండాలని అమ్మ ఫౌండేషన్ టీం తరపున కె.ఎల్. ఎన్ స్వామి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు




అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినిలు అర్థం చేసుకొని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా వింటూ మీరు మీ భవిష్యత్తుని మీ పేదరికాన్ని పోడగొట్టేది సమాజంలో గౌరవాన్ని ఇచ్చేది విద్య ఒకటే అని గుర్తుపెట్టుకుని అమ్మా నాన్నకి ఈ సమాజానికి మన జిల్లా కి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా ఎంతోమంది మిమ్మల్ని ఆదర్శంగా తీసుకునే విధంగా డాక్టర్లు గా ఇంజనీర్లు పోలీసులు లాయర్లు గా లేకపోతే ప్రభుత్వ ఆఫీసర్లుగా ఒకవేళ చదువుకున్న వాళ్ళందరికీ ఉద్యోగాలు రాకపోయినా కూడా మీకు ఇష్టమైన రంగాలలో వ్యాపారం కావచ్చు లేకపోతే ఇంకా ఏదైనా మీకు ఇష్టమైన రంగాలలో మీరు అభివృద్ధి చెందాలని మీ అమ్మానాన్న కోరిక అదే విధంగా నెరవేరుస్తూ మీ గురువులకు అమ్మ నాన్నకి ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా ఇంకా చాలా స్కూళ్లలో పరీక్ష పాడ్స్ అందించాల్సిన అవసరం ఉంది దాతలు ఎవరైనా ముందుకు వస్తే ఇంకా ఎక్కువ స్కూల్ కి మేము పరీక్ష ప్యాడ్స్ గాని బుక్స్ గాని, పెన్నులు గాని అందించాలని అమ్మ ఫౌండేషన్ కోరుకుంటుంది ఈ కార్యక్రమంలో zp స్కూల్ ధర్మకంచ ప్రిన్సిపాల్ కనకయ్య సార్ నరేందర్ గౌడ్ ఆంజనేయులు ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కోయాడ రవి పండుగ నరేష్ బింగి నరసింహులు మద్దెల కార్తీక్ తుంగ సతీష్ గుగులోతు ప్రభాకర్ ఎండి అప్రోచ్ పల్లె హరీష్ లక్కన్ సింగ్ నవీన్ మణి తదితరులు పాల్గొన్నారు



# ఇసుక అక్రమ రవాణా చేస్తు పట్టుబడ్డ ట్రాక్టర్ల సీజ్

- **డ్రైవర్,యాజమానులపై కేసు నమోదు**

**బోనకల్,మార్చి 06,(డీడీ9 వార్త):**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని క్రిష్ణ జిల్లా లింగాల ఇసుక రేవు నుంచి అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు ఒక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు,అక్రమ రవాణా చేస్తు పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్ యజమానీ, ట్రక్కు యాజమానితొ పాటు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## సోనూ సూద్ స్ఫూర్తితో

# సేవా కార్యక్రమాలు

- అభాగ్యులకు అండగా సోనూ సూద్ ఫౌండేషన్

**జనగామ మార్చి 6 (డిడి 9వార్త ) బ్యూరో**

ప్రఖ్యాత సినీ నటుడు సోనూ సూద్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు - అభాగ్యులకు అండగా సోనూ సూద్ ఫౌండేషన్ ప్రఖ్యాత సినీ నటుడు సోను సూద్ సేవా స్ఫూర్తితో మహబూబ్‌నగర్ జిల్లాలో సోనూ సూద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఫౌండేషన్ ఫౌండర్ బుద్దారం శివకుమార్ తెలిపారు. కరోనా కాలంలో సోనూ సూద్ చేపట్టిన సేవా కార్యక్రమాల నుండి స్ఫూర్తి పొందిన తాము, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఫౌండేషన్‌ను స్థాపించి సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ "రక్తం దొరకక ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు" అనే లక్ష్యంతో యువతలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు నిలబడతాయని ప్రచారం చేస్తూ, అవసరమైన సమయంలో అనేకమందికి రక్తం అందించి ప్రాణాలు కాపాడినట్లు వివరించారు. అదేవిధంగా రోడ్లపై మతిస్థిమితం లేని వ్యక్తులకు స్నానం చేయించి కొత్త బట్టలు అందించడం, అన్నదానం నిర్వహించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో మరణించిన వారికి వారి కుల సంప్రదాయాల ప్రకారం స్వంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నామని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా సోనూ సూద్‌ను కలవాలన్న తమ కల నెరవేరిందని, ఈ సందర్భంగా ఆయన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనూ సూద్ ఫౌండేషన్ ఫౌండర్ సోనుసూద్ శివ, వైస్ ప్రెసిడెంట్ సి. మనోహర్, జనరల్ సెక్రటరీ గుమ్మడాల కిషోర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు. సేవా స్ఫూర్తితో మహబూబ్‌నగర్ జిల్లాలో సోనూ సూద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఫౌండేషన్ ఫౌండర్ బుద్దారం శివకుమార్ తెలిపారు. కరోనా కాలంలో సోనూ సూద్ చేపట్టిన సేవా కార్యక్రమాల నుండి స్ఫూర్తి పొందిన తాము, అవసరంలో ఉన్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఫౌండేషన్‌ను స్థాపించి సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ "రక్తం దొరకక ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు" అనే లక్ష్యంతో యువతలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు నిలబడతాయని ప్రచారం చేస్తూ, అవసరమైన సమయంలో అనేకమందికి రక్తం అందించి ప్రాణాలు కాపాడినట్లు వివరించారు. అదేవిధంగా రోడ్లపై మతిస్థిమితం లేని వ్యక్తులకు స్నానం చేయించి కొత్త బట్టలు అందించడం, అన్నదానం నిర్వహించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో మరణించిన వారికి వారి కుల సంప్రదాయాల ప్రకారం స్వంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నామని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా సోనూ సూద్‌ను కలవాలన్న తమ కల నెరవేరిందని, ఈ సందర్భంగా ఆయన ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌడేషన్ ఫౌండర్ శివ, వైస్ ప్రెసిడెంట్ సి. మనోహర్, జనరల్ సెక్రటరీ గుమ్మడాల కిషోర్ గౌడ్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతికి 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక

- పల్లెల రూపురేఖలు మార్చడం కోసమే ఈ ప్రత్యేక కార్యక్రమాలు
- ప్రజా సమస్యల పరిష్కారం- ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థంగా అందించడమే లక్ష్యం
- ఎంపీడీఓ ఆర్ రమాదేవి

**బోనకల్,మార్చి06,(డీడీ9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6వ తేదీ నుంచి ప్రతిష్ఠాత్మకంగా 'ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ,99 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయనున్నట్లు ఎంపీడీవో ఆర్ రమాదేవి తెలిపారు,ఇప్పటికే ఆయా పంచాయితీ కార్యదర్శిలకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.పల్లెల రూపురేఖలు మార్చే దిశగా ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదలే లక్ష్యంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ఉంటుందన్నారు,ఈ నెల 6 నుంచి మే 31 వరకు ఏ రోజు ఏ పని పూర్తి చేయాలో స్పష్టమైన గడువు విధిస్తూ పంచాయతీరాజ్ శాఖ ఆద్వర్యంలో షెడ్యూల్ జారీ చేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థంగా అందించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.గ్రామ పంచాయతీల్లో పరిసరాల పరిశుభ్రత,కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం,రోడ్డు భవన నిర్మాణాలు, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత,



క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితరలు అంశాలు ఇందులో ఉన్నాయనీ తెలిపారు. అయితే ఈ యాక్షన్ ప్లాన్ లో భాగంగా... మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు ఐదు దశల్లో ఈ యాక్షన్ ప్లాన్ ఉంటుందన్నారు. ఏప్రిల్ 2వ తేదీన ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహిస్తారు.ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిల సమావేశాలు ఉంటాయి. మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు ఉంటాయి.మే 22వ తేదీన జిల్లా స్థాయి సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహిస్తారు.జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలుంటాయి. 99 రోజుల యాక్షన్ ప్లాన్ ఫోకస్ చేసే 10 ప్రధాన అంశాలు: పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్,ఆరోగ్యం,రోడ్డు భద్రతా సంక్షేమం,చిన్నారుల భద్రతల యాంటీ డ్రగ్ డ్రైవైతుల సంక్షేమం,వ్యవసాయం,విద్య,యూత్ అండ్ స్పోర్ట్స్,మహిళల అభ్యున్నతి,పర్యావరణం శాఖలలో అభివృద్ధి పనులు ప్రారంభించబడతాయని అన్నారు,ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అమలు చేయటంతో పాటు పర్యవేక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ ను కూడా సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు.

## శుక్రవారం నాడు పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు..

**మణుగూరు. మార్చి 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు. బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శుక్రవారం నాడు పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. మండలంలోని కొండాయిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తిని చందర్ రావు బేబీ గార్ల కుమార్తె వివాహం సందర్భంగా పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద గల



జి వి ఫంక్షన్ హాల్ నందు వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాదెండ్ల శ్రీను గారి కుమార్తె వివాహ ప్రధానం కార్యక్రమంలో పాల్గొని నూతన వధువుని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమాలలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, ప్రధాన కార్యదర్శి నూకారపు రమేష్, మరియు మండల నాయకులు వట్టం రాంబాబు, తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, అక్కి నరసింహారావు, ఎడ్ల శ్రీనివాస్, ఉడతాని రవి, యూత్ అధ్యక్షుడు బోశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పొచ్చన్నపేట పాఠశాలలో ఘనంగా

# స్వీయ పరిపాలన దినోత్సవం

**జనగామ మార్చి 6 (డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పొచ్చన్నపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వీయ పరిపాలన దినోత్సవం (Self Governance Day)ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను స్వీకరించి తరగతులను నిర్వహిస్తూ తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల నిర్వహణలో బాధ్యతలు ఎలా ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

స్వీయ పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వైఖరి పెంపొందుతాయని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల, ప్రధానోపాధ్యాయులు హరి శంకర్ ఉపాధ్యాయులు ఝాన్సీ లక్ష్మీబాయి,సంధ్యారాణి,గిరీష్, స్పందన,మంజుల దేవి, రాజకుమార్,అంజయ్య, రాజేందర్ రెడ్డి, శిరీష, విద్యార్థులు పాత్రలు డీఈఓ గా రంజిత్ హెచ్ఎంగా జశ్వంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# భద్రతే మంత్రం... ఎన్‌టీపీసీలో జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

- **55వ జాతీయ భద్రతా వారోత్సవాలు**
- **500 మంది ఉద్యోగులు, కార్మికులతో సేఫ్టీ ర్యాలీ**
- **భద్రతే ప్రధాన లక్ష్యం అని జీఎం ముకుల్ రాయ్ పిలుపు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 06 (డిడి9 వార్త):**

ఎన్‌టీపీసీ తెలంగాణలో 55వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా సేఫ్టీ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. సురక్షిత మరియు ఆరోగ్యకరమైన పని వాతావరణం కల్పించాలనే సంకల్పంతో నిర్వహించిన ఈ ర్యాలీ సురక్షా కేంద్రం నుండి ప్రారంభమై సర్వీస్ బిల్డింగ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో 500 మందికి పైగా ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భద్రతపై అవగాహన కల్పించే నినాదాలు చేస్తూ, సురక్షిత పని విధానాలను ప్రోత్సహించే బ్యానర్లు ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం సర్వీస్ బిల్డింగ్ వద్ద జరిగిన సమావేశంలో ఏజీఎం (సేఫ్టీ) స్వాగత ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఏజెన్సీ కార్మికుడు సారయ్య ఎన్‌టీపీసీలో బిహేవియరల్ సేఫ్టీపై తెలుగు పాటను ఆలపించగా, కార్యక్రమంలో పాల్గొన్న జీఎంలు మరియు హెచ్ఓడీలు ఆయనను అభినందించారు. భద్రత పట్ల నిబద్ధతను బలపరుస్తూ సేఫ్టీ ప్రతిజ్ఞను మూడు భాషల్లో చేయించారు. తెలుగు లో ఈ. సాయి కిషోర్ (ఏజీఎం -సి అండ్ ఐ), హిందీలో బినోయ్ జోస్ (జీఎం - ప్రాజెక్ట్), ఇంగ్లీష్‌లో అవిజిత్ దత్తా (జీఎం



-మెయింటెనెన్స్) ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జీఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్ మాట్లాడుతూ... భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, సంస్థలో జరిగే ప్రతి కార్యకలాపంలో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడం, వ్యక్తిగత రక్షణ పరికరాలను వినియోగించడం, వర్క్ పర్మిట్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయడం అవసరమని తెలిపారు.

"జీరో హార్మ్" లక్ష్యాన్ని సాధించేందుకు ఎన్‌టీపీసీ కట్టుబడి ఉందని పేర్కొంటూ, ప్రతి ఉద్యోగి మరియు కార్మికుడు భద్రతా సంస్కృతిని మరింత బలపర్చాలని పిలుపునిచ్చారు.

# మణుగూరులో విషాదం..

- **పెళ్లి రోజే మరణించిన రైల్వే ఉద్యోగి..**

**మణుగూరు. మార్చి 6 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు రైల్వే స్టేషన్ లో శుక్రవారం నాడు విషాద సంఘటన చోటు చేసుకుంది. రైల్వే సిగ్నల్ విభాగంలో ఈ ఎస్ ఎమ్ (ESM) గా పని చేస్తున్న రంప నవీన్(33) విద్యుత్ షాక్ కు గురై మృతి చెందారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు నవీన్ ఇటీవల తాను కొత్తగా కొనుగోలు చేసిన కారును నిలిపేందుకు షెడ్డు కోసమని పాత రన్నింగ్ రూమ్ వద్ద ఉన్న షెడ్డును పీకుతున్న సమయంలో అక్కడే పక్కనే ఉన్న విద్యుత్ వైర్ తగలడంతో ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. కాగా నవీన్ భార్య ఆరు నెలల గర్భిణీ గా ఉందని సమాచారం.



# ఆదివాసి గుడెంలో... క్రీడల రాణి!!

- **రాష్ట క్రికేట్ జట్టులో మెరిసిన మెరుపుతీగె,,,**
- **బాక్సింగ్ లోరికార్డుబద్దలు కొట్టి ముచ్చెమటలు పట్టించె,,**
- **వ్యవసాయపనుల్లో సాట్లువేసే కూలీగా పనులు,,**
- **ఇంటిపనుల్లో ఆరితేరినట్లుగా ఇల్లును చక్కదిద్దె,,,,**
- **ఆదివాసీ గూడెంకు వన్నెతెచ్చె కీర్తి ,ప్రతిష్టలు,,,**
- **ప్రతిభతొ ఎదిగేందుకు పేదరికం అడ్డు కాదని ఆటల్లొ నిరూపించె**
- **అందరికళ్లు చెమ్మగిల్లే విధంగా క్రీడల్లొ ఆణిముత్యం తాటి కృష్ణవేణి,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త మార్చి 06**




ప్రతిభకు పేదరికం అడ్డురాదని ఈ క్రీడల రాణి తాటికృష్ణవేని క్రీడలను చూస్తె అందరు ఆశ్చర్యపోతారు మారుమూల ఓ కుగ్రామంలొ బతుకు బాటను సాగిస్తుంది గ్రామస్తులతొ పాటు వ్యవసాయ పనులకు వెల్లుతుంది పదొ పరకొ వస్తె పూటగడుస్తుంది తొటిమహిళలతొ కలిసి నాట్లు వేయడం మిరపచేన్లలొ పనులకు వెల్లును తాటికృష్ణవేని పనులను చూసి తోటివాల్లె ఆశ్చర్యపోతున్నారు ఖాలీస మయాలలొ క్రికేట్ ఆడటం బాక్సింగ్ చేయడం వంటివిచేస్తుంది, గ్రామస్తులంతాపిచ్చిపిల్లని ఎవరుపట్టించుకునె వాల్లుకాదు,,

**ఉన్నట్టుండిరాష్టక్రికేట్ జట్టులొ ఆట,,,!!**

ఉన్నట్టుండి రాష్టస్తాయి క్రికేట్ జట్టులొ ఈకృష్ణవేని ఆడుతు టీ విల్లొ కనిపించింది, గ్రామస్తులు ఆశ్చర్యపోయారు ఇదేమిటి మనకృష్ణవేని కృష్ణవేనినేనా? అని ముక్కున వేలేసుకున్నారు బ్యాట్ తొకొడితె 6 లు 4 లు పోతుంది బాలు ఎదుటి టీమ్ వాల్లు ఎవరీమె ఎక్కడా? ఎపిపుడు కనిపించలేదు ఈమెను జట్టు లోకి ఎవరుతీ సుకున్నారు ఎప్పుడు ఆడ లేదుకథా అనెప్రశ్నలు వినిపిస్తున్నాయి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది సంచలనం సృష్టించుతుంది క్రికేట్ సెలక్షన్ టీమ్ బాస్ ను ఎంపైర్ ను అడిగితె ఆమెప్రతిభను చూసి టీమ్ లోకి ఆహ్వానించారని తెలిపారు ఎక్కడికి చిచ్చరపి డుగు వలెనె ఎదుటివాడు ను మట్టికరిపిస్తుంది గగ్గొలుపె డుతున్నారు ఊరువాల్లంతా తెగ సంబర పడుతున్నారు

క్రికెట్ లొ కప్పుగెలుచుకుంది రాష్టప్రజలు, ఉద్యోగు లు,,యువకులు మిగతా




క్రీడాకారులు ఈకృష్ణవేణి ఆటను చూసిముచ్చ టపడు తున్నారు ,పెద్దగా దనవంతురాలు కాదు కూలికి పోతెనె కుండకాలుతుంది,

**ఎందులోను తీసిపోను,,,,,!!**

ఎ ఆటలొను తీసిపోనివిధంగా ఆడుతుంది ఎందులోను తీసిపోనివిధంగా ఆడుతుంది క్రీడల్లొను, బాక్సింగులొను,,నాట్లువేయడంలోను తీసిపోనువిధంగా ఆడుతు మందంజలొ రావడం ఆశ్చర్యంవేస్తుంది గ్రామాల్లొ జిల్లాలొనె కాకుండా రాష్టవ్యాప్తంగా తాటికృష్ణవేని గురించి సంచలనమైనవిగా మాట్లాడుకుంటున్నారు





# జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు వైద్య సేవలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలానికి చెందిన బూర్గుపేట గ్రామపంచాయతి పరిధిలోని ఊట్లపల్లి అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గుత్తికోయ గిరిజన కుటుంబాలకు చెందిన ఇద్దరు చిన్నారులకు ఉచిత వైద్య సేవలు అందించారు. బాలిక (8 నెలలు) మరియు బాలుడు (19 నెలలు) గత మూడు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, జనని పిల్లల ఆసుపత్రి వైద్యుడు డా. రాజా వారికి ఉచితంగా వైద్యం అందించి చికిత్స చేశారు. తమ పిల్లలకు ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు డా. రాజా కి చిన్నారుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు. విషయాన్ని జనని ఫౌండేషన్ సీనియర్ కోఆర్డినేటర్ సద్దాం హుస్సేన్ గౌడ బిక్షపతి వెల్లడించారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**జనగామ మార్చి 6(డిడి9) వార్త**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ




తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా మరియు వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత ఉండకుండా చూడాలని సూచించారు. ఉపయోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్థంగా వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు. పాఠశాలల వాహనాలు ఫిట్‌నెస్ లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిపిఆర్ఎస్ ద్వారా పాఠశాల వాహనాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఉందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి, ఎక్కడైనా నిధులు మంజూరు సమస్య ఉంటే నివేదికలు పంపాలని తెలిపారు. ప్రతి హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తనిఖీలు చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని తెలిపారు. మార్చి నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్ కాని ఇండ్లు లబ్ధిదారుల నుండి అంగీకారాన్ని తీసుకుని రద్దు చేయాలని తెలిపారు. మంత్రికొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి సమాచారం వారి సెల్‌ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల లోని ప్రతీ అంశాన్ని క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తామన్నారు మెడికల్ క్యాంపు లను ప్రారంభించామన .. 16 పీహెచ్ సి లలో హెల్త్ క్యాంపు లను ఏర్పాటు చేస్తామన్నా

# జనగామ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అత్యంత కీలకం

- ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**జనగామ మార్చి 6(డిడి9) వార్త**

ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవనప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని *స్టేషన్ ఘన్‌పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగం గా...

శుక్రవారం లింగాల ఘణపురం లో ప్రాధమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మల్లిఖార్జురావు ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డిసిపి రాజమహేంద్రనాయక్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా *స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ...

కుటుంబంలోని మహిళలు ఆరోగ్యం తో ఉన్నట్లయితే , తమ భర్తతో పాటు కుటుంబం బాగుండి , వారి ఆర్ధిక పరిస్థితి స్థిరంగా వుంటుందని పేర్కొన్నారు.

జనగామ జిల్లాను ధాన్యం దిగుబడిలో, నీటి పారుదల రంగంలో, విద్య, వైద్యం తో పాటు ఉపాధి అవకాశాల్లో మరింత ముందుకు తీసుకుపోలని అన్నారు

అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు చేరువ చేసేందుకు మరించి కృషి చేయాలని, తద్వారా ప్రజల యొక్క జీవన విధానాలు మార్పుకు దొహదపతుందని సూచించారు. అందుకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు పాటు చేపట్టడం ప్రజలకు శుభసూచకమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వము ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ఈ ఆరోగ్య శిభిరంలో కంటి, దంత , గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇలాంటి శిభిరాలను ప్రజలందరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఆరోగ్య కేంద్రాలు మెరుగ్గా పనిచేస్తున్నయని...గ్రామస్థాయిలో కూడా ఇంకా బాగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల అతంత్య ప్రాధాన్యత ఇస్తున్నందున స్వయం సహాయ సంఘాల సభ్యులుకు, అలాగే మోడల్ పాఠశాలు, ఆశ్రమ పాఠశాలు, రెసిడెన్షియల్ పాఠశాలు, కస్తూరీభా పాఠశాలల్లో అందరికి స్కీనింగ్ పరీక్షలు నిర్వహించి, ప్రొఫైలింగ్ చేసి, డిజిటల్ డేటా ను నమోదు చేసి, వారికి మార్గనిర్దేశం చేసి, హెల్త్ కార్డులు ఇచ్చేందుకు ప్రణాళికలు చేపట్టాలని కోరారు అలాగే బిపి, ఘుగర్, క్యాన్సర్ ఎముకల నొప్పుల వంటి వ్యాధుల గుర్తించేందుకు వైద్య పరీక్షలు చేపట్టి, అవసరమైన మందులు అందించాలన్నారు. ఇందుకు ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు కీలక పాత్ర పోషించాలన్నారు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 100పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి... ఈ సంవత్సరంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు అలాగే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో మరో 3 ప్రైమరీ హెల్త్ కేంద్రాల ఉపయోగం ఎంతగానో ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వాము చేస్తే మరింత మంచి ఫలితాలు సాధించుటకు అవకాశం ఉంటుందన్నారు, ప్రజలందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవానలి శాసన సభ్యులు కోరారు. ఈ సందర్భంగా *జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో తప్పని సరిగా స్థానిక ప్రజాప్రతినిధుల ను భాగస్వాము చేయాలన్నారు. ఇందుకు ముందుగానే వారికి షెడ్యూల్ ను అందించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు అదిక సంఖ్యలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు వైద్యం కోసం వచ్చే పెషంట్లను అవసరమైన పరీక్షలు నిర్వహించాలన్నారు. స్థానికంగా వీలు కాని పక్షంలో పెద్ద ఆసుపత్రులకు రెఫరల్ చేయాలన్నారు, అలాగే రోజువారిగా నిర్ధేశించి లక్ష్యాలను సాధించుటకు ఆశావర్కర్లు స్థానికుల సహకారం తీసుకోవాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కార్యక్రమాన్ని ప్రారంభించి.... అనంతరం ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, దంతపరీక్షల గది, జనరల్ వార్డు, డ్రగ్స్ మొయిన్ స్టోర్, చిన్న పిల్లల వార్డుల పరిసరాలను డిసిపి , జిల్లా కలెక్టర్ తో కలిసి శాసన సభ్యులు కలియ తిరిగి పరిశీలించారు అలాగే పెషెంట్ల రిజిష్టర్ చేయు పద్దతి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, గోపిరామ్, డిపిహెచ్ ఎస్, డా. నరేందర్ శర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ శివకుమార్, స్థానిక సర్పంచ్ లావణ్య, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.